మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నివాళి

సైదులు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

చిలుకూరు, జనవరి 20: మండలంలోని బేతవోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ భాషం సైదులు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సైదులు మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అల్సకాని జనార్దన్, మాజీ జడ్పీటీసీ శివాజీనాయక్, బీఆర్ఎస్ నాయకులు ఎస్కే.జానిమియా, అక్కినపల్లి జానకీరామాచారి, అంబాల రాంబాబు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

'ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలి'

ఎస్ఈ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న ఆర్టిజన్లు

సూర్యాపేట టౌన్, జనవరి 20: విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 20 వేల మంది ఆర్టిజన్లను వారి విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్(టీవీఏసీ) జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్ఈ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జేఏసీ జిల్లా చైర్మన్ మేడే మారయ్య మాట్లాడుతూ..కన్వర్షన్ కోసం ఆర్టిజన్లు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆర్టిజన్ల కన్వర్షన్ సాధించేందుకు ఈ నెల 20 నుంచి 24 వరకు రిలే దీక్షలు, ఫిబ్రవరి 3 నుంచి 13 వరకు రాష్ట్ర జేఏసీ నాయకుల కన్వర్షన్ యాత్ర, 20న చలో విద్యుత్ సౌధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు, వైస్ చైర్మన్ చినపంగి తిరుపయ్య, డివిజన్ చైర్మన్ ఎండీ.రహమాన్, డివిజన్ కన్వీనర్ సంకెపల్లి దయాకర్, దోమట్టి మురహరి, వాంకుడోతు జీవన్, సీఐటీయూ నాయకులు వెంకటనారాయణ, సీహెచ్.నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదువాలి : ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి, జనవరి 20: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం తొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఆయన పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తొండ గ్రామంలో రూ.300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ సర్వే అడ్డగింత

సర్వేను అడ్డుకుంటున్న స్థానికులు

అర్వపల్లి, జనవరి 20: మండల కేంద్రం అర్వపల్లిలో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టొద్దంటూ స్థానికులు ఆదివారంనిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. కాగా, ఫ్లై ఓవర్ నిర్మాణానికి సంబంధించి సోమవారం సర్వే సిబ్బంది ఇంటింటికి వెళ్లి కొలతలు వేయడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో సర్వే సిబ్బంది స్థానికులను ఎన్‌హెచ్ఏఐ డీఈతో ఫోన్లో మాట్లాడించారు. ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం లేదని, కేవలం వై జంక్షన్‌ను అభివృద్ధి చేయడానికే సర్వే చేస్తున్నామని డీఈ తెలపడంతో శాంతించారు. ఫ్లై ఓవర్ నిర్మాణం చేపడితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్థానికులు స్పష్టం చేశారు. కాగా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని రేఖ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ బోయిలపల్లి రేఖ కలిసి ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని వినతిపత్రం ఇచ్చారు. స్పందించిన మంత్రి ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి : టీపీటీఎఫ్

సూర్యాపేట అర్బన్, జనవరి 20: ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు రాపర్తి రామనర్సయ్య కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. 317 జీఓ బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచే ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘం బాధ్యులు బడుగుల సైదులు, యాకయ్య, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, జానయ్య, రామాచారి, సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పీవైఎల్ ఐక్యత సభను విజయవంతం చేయాలి'

సూర్యాపేట టౌన్, జనవరి 20: ఈ నెల 22న ఆలేరులో నిర్వహించనున్న పీవైఎల్ (ప్రగతిశీల యువజన సంఘం) ఐక్యత సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కోశాధికారి బండి రవి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని చండ్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. బలమైన యువజన ఉద్యమాన్ని నిర్మించేందుకు రెండు పీవైఎల్ సంఘాల ఐక్యత ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పీవైఎల్ నాయకులు వీరబోయిన లింగయ్య, పెద్దింటి అశోక్, దండి ప్రవీణ్, రాజేశ్, మునీశ్, కార్తీక్ పాల్గొన్నారు.

'గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి'

నేరేడుచర్ల, జనవరి 20: జిల్లాలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేరేడుచర్లలో మినీ బస్సు డిపోను ఏర్పాటు చేయాలని అన్నారు. మండలంలో 90 శాతం గ్రామాలకు బస్సు సర్వీస్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు వడ్లపూడి ఉపేందర్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కిరణ్, సాయిబాబా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను

ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్థి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు కు వ్రాయండి.

NLG-

PLOT FOR SALE

★ యాదాద్రి టెంపుల్‌కి సమీపంలో మోత్కూర్ రోడ్, చీమల కొండూరులో రూ. 3,999/-లకే గజం భూమి అమ్మబడును. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. Ph: 7989747927.

NT-327005

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తుంగతుర్తి : 9182777638

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జనవరి 20: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం జిల్లా అధికారులు, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో గ్రామసభల నిర్వహణపై ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి నేటి నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల నోటీస్ బోర్డుల్లో అర్హుల జాబితాను ప్రదర్శించాలని, గ్రామసభల్లో వచ్చే దరఖాస్తులను రిజిస్టర్ బుక్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామసభలో లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించాలని, వాటిపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులను స్వీకరించాలన్నారు. అదనపు కలెక్టర్ రాంబాబుతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ బ్రాంచి ప్రారంభం..

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ బ్రాంచిని కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టరేట్ ఉద్యోగులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ ఉపేంద్రభాస్కర్, ఎల్‌డీఎం బాపూజీ, బ్యాంక్ మేనేజర్ అఖిల పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

సూర్యాపేట అర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘం క్యాలెండర్‌ను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, ప్రిన్సిపాళ్లు పెరుమాళ్ల యాదయ్య, కృష్ణయ్య, విజయ నాయక్, రాజ మోహన్, పాండయ్య, సైదులు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బాలలు సమయాన్ని వినియోగించుకోవాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

సూర్యాపేట లీగల్, జనవరి 20: స్థానిక బాల సదనం చిల్డ్రన్స్ హోమ్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలలు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి భవిష్యత్‌ను పొందవచ్చన్నారు. శారీరక వ్యాయామం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం పిల్లలకు ఆట వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.నరసింహారావు, రవికుమార్, సీడబ్ల్యూసీ చైర్మన్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని నిరసన

సింగారం తండాలో నిరసన తెలుపుతున్న ప్రజలు

తుంగతుర్తి, జనవరి 20: కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పూర్తిస్థాయిలో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని సింగారం తండాలో గిరిజనులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. వారికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మాశంకర్ నాయక్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భూక్య శ్రీనునాయక్, నాగునాయక్, చెన్నునాయక్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలను పాటించాలి : ఎంవీఐ

ద్విచక్ర వాహన ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంవీఐ జిలానీ

కోదాడ రూరల్, జనవరి 20: వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోదాడ ఎంవీఐ జిలానీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం కోదాడలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ..

కోదాడ పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డు చౌరస్తాలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రిబుల్ రైడింగ్, అతివేగం, మద్యపానం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు మూలమని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

బడి బయటి పిల్లల సర్వే

సర్వేను పరిశీలిస్తున్న నోడల్ అధికారి శివయ్య

నూతనకల్, జనవరి 20: మండలంలోని పెదనెమిల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో బడి బయట ఉన్న పిల్లల వివరాల సేకరణకు సోమవారం సీఆర్పీలు సర్వే నిర్వహించారు. ఈ సర్వేను మండల నోడల్ అధికారి శివయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6 నుంచి 14 సంవత్సరాల వయసున్న పిల్లలు బడిలోనే ఉండాలని, పనులకు పంపించకూడదని తల్లిదండ్రులకు సూచించారు. సీఆర్పీలు ఇంటింటికి తిరిగి బడి బయట ఉన్న పిల్లల వివరాలను సేకరించాలని, ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. సీఆర్పీ రవీందర్ పాల్గొన్నారు.

'రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర కీలకం'

ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశులు

సూర్యాపేట అర్బన్, జనవరి 20: రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర కీలకమని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కలిసి సోమవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత తమ తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

'మాస్టిన్ కుల హక్కుల కోసం పోరాటం '

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నర్సయ్య

కోదాడ టౌన్/కోదాడ రూరల్, జనవరి 20: మాస్టిన్ కుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని మాస్టిన్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిళ్ల నర్సయ్య అన్నారు. కోదాడలోని సాలార్‌జంగ్ పేటలో సోమవారం ఇటికల మధు అధ్యక్షతన మాస్టిన్ కుల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా నాగిళ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా దర్శనం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా నాగిళ్ల దానేలు, ప్రధాన కార్యదర్శి ఇటికాల అబ్రరాము, కార్యదర్శిగా సులోమన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ.. వెనుకబడిన తమ కులం హక్కులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రం కూడా తాసీల్దార్ ద్వారా కాకుండా ఆర్డీఓ ద్వారా ఇవ్వడం సరికాదని అన్నారు. ఇటుకల నాగరాజు, గోపి, చిరంజీవి, ఇటుకల రవి, రాముడు, వెంకన్న, చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ మండల సర్వసభ్య సమావేశం

కోదాడ రూరల్, జనవరి 20: మండల పరిధిలోని గుడిబండలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి నివాసంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్‌నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరవుతున్నట్లు వెల్లడించారు. మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

తుంగతుర్తి, జనవరి 20: సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురికి పోలీసులు వాటిని రికవరీ చేసి సోమవారం అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనునాయక్, ఎస్ఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురు వెంటనే ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుళ్లు సతీశ్, రమేశ్, రవి పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని వినతి

నేరేడుచర్ల, జనవరి 20: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డికి బీజేపీ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. పూల తోట ఏరియాలో డ్రైనేజీ లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు రోడ్డుపైకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీజేపీ పట్టణాధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, జూలూరి అశోక్, ఉరిమళ్ల రామ్మూర్తి, తాళ్ల నరేందర్ రెడ్డి, కాలం నాగయ్య, శంకర్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

చింతలపాలెం, జనవరి 20: మండల పరిధిలోని నక్కగూడెం గ్రామంలో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ గోపి, కార్యదర్శి రవి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, గ్రామస్తులు అంజయ్య, శంకరాచారి, జెట్టి నాగిరెడ్డి, కాశయ్య, రుక్మ తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

చింతలపాలెం, జనవరి 20: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మెప్కో కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్‌తో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

ఆత్మకూర్.ఎస్, జనవరి 20: మండలంలోని నెమ్మికల్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన దండ వెంకటరెడ్డి సోమవారం వాటర్ ఫిల్టర్‌ను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయానికి ఫ్రిడ్జి..

మేళ్లచెర్వు: మండల కేంద్రంలోని స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయానికి భావనారుషి ఆలయ కమిటీ, బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్రిడ్జిని వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, శాగంరెడ్డి శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజమే లక్ష్యం : డీఎంహెచ్ఓ

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

పెన్‌పహాడ్, జనవరి 20: క్షయ రహిత సమాజం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం అన్నారు. సోమవారం చెట్ల ముకుందాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజల్లో క్షయ నివారణపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలైన దగ్గు, రెండు వారాల పాటు జ్వరం, బరువు తగ్గడం, నోటి నుంచి రక్తం రావడం వంటివి ఉంటే తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఆరు నెలల పాటు మందులు వాడితే వ్యాధిని నియంత్రించవచ్చని చెప్పారు. మండల వైద్యాధికారి స్రవంతి, డాక్టర్ నాజియా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళిక

- చీఫ్ ఇంజినీర్ అట్లూరి రమేశ్

సూర్యాపేట టౌన్, జనవరి 20: జిల్లాలో వేసవి, రబీ సీజన్‌లో విద్యుత్ డిమాండ్‌ను అంచనా వేసి పటిష్ట ప్రణాళిక అమలు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ చీఫ్ ఇంజినీర్ అట్లూరి రమేశ్ తెలిపారు. వేసవి కార్యాచరణ అమలులో భాగంగా సోమవారం సూర్యాపేట సూపరింటెండెంట్ ఇంజినీర్ బి.ఫ్రాంక్లిన్, డీఈ శ్రీనివాస్‌తో కలిసి సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో పర్యటించారు. సబ్ స్టేషన్లను సందర్శించి విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేసవి ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. 33 కేవీ లైన్ల బలోపేతంతో పాటు 11 కేవీ లైన్ల పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

తాసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని నిరసన

మోతె, జనవరి 20: మండలంలోని నామవరం శివారులో తన భర్త మట్టపల్లి వెంకటాచలం పేరున ఉన్న 7 ఎకరాల పది గుంటల వ్యవసాయ భూమిని తనకు, తన కుమారుడు రఘు, అత్త లింగమ్మ తెలియకుండానే వెంకటాచలం మొదటి భార్య కుమార్తె కొమ్మ రమణకు రిజిస్ట్రేషన్ చేసిన తాసీల్దార్ సంఘమిత్రను సస్పెండ్ చేయాలని మట్టపల్లి పూలమ్మ అనే మహిళ సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసింది. కొమ్మ రమణ దగ్గర తాసీల్దార్ డబ్బులు తీసుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించింది. దివ్యాంగురాలైన తనకు కలెక్టర్ స్పందించి మరణించిన తన భర్త పేరిట ఉన్న భూమిలో న్యాయపరంగా రావాల్సిన వాటాను ఇప్పించాలని కోరింది. లేనిపక్షంలో తనకు, కుమారుడికి చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేసింది. తాసీల్దార్ వద్దకు వెళ్లి తనకు న్యాయం చేయాలని అడిగితే పట్టించుకోలేదని ఆరోపించింది.

స్పోర్ట్స్ మీట్‌కు పోలీస్ క్రీడాకారుల ఎంపిక

కబడ్డీలో తలపడుతున్న మహిళా పోలీసులు

సూర్యాపేట టౌన్, జనవరి 20: రాష్ట్ర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025కి సంబంధించి సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉమ్మడి జిల్లా పోలీస్ క్రీడాకారులకు పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ ఎంపికలను అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షించారు. పురుషులు, మహిళల విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, జావెలిన్ త్రో, హైజంప్, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్ పోటీలకు జట్లను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, నల్లగొండ ఆర్ఐ హరిబాబు, శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు సురేశ్, రాజశేఖర్, ఎం.అశోక్, కె.అశోక్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి : సీఐ

కోదాడ రూరల్, జనవరి 20: విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ రాము అన్నారు. సోమవారం కోదాడలోని కేఆర్ఆర్ కళాశాలలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఓటీపీలు, వ్యక్తిగత సమాచారం, బ్